హైడ్రోజన్ తయారీ

1. లాటిన్ భాషలో హైడ్రోజనం అంటే?

జ. నీటిని ఇచ్చేది

2. హైడ్రోజన్ ఉత్పత్తికి అవసరమైన వనరులు?

జ. సూర్యుడు తారలు భూవాతావరణం

3. హైడోజన్ తయారీ ప్రయోగంలో థిసిల్ గరాటును ఏ విధంగా అమర్చుతారు?

జ. గాజు కుప్పెలోని ఆమ్లంలో మునిగేటట్లు

4. పెట్రోల్, చక్కెర వంటి పదార్థాల్లో సంయోగ రూపంలో ఉండేది?

జ. హైడ్రోజన్

5. సోడియం, నీటితో చర్య జరిపి వెలువడే పదార్థాలు?

జ. సోడియం హైడ్రాక్సైడ్ హైడ్రోజన్

6. హైడ్రోజన్ తయారీలో హైడ్రోజన్ వాయువును ఏ విధంగా సేకరిస్తారు?

జ. నీటి అధోముఖ స్థానచలనం

7. గ్లిజరిన్ చుక్కలు కలిపిన సబ్బు ద్రావణంలోని బుడగలు తేలికై గాలిలో తేలడానికి కారణం?

జ. గ్లిజరిన్ ద్రావణంలో హైడ్రోజన్ వాయువు ఉండటం వల్ల

8. ఓ లీటరు గాలి బరువు?

జ. 1.29 గ్రాములు

9. హైడ్రోజన్‌తో లిట్మస్ చర్య?

జ. తటస్థం

10. హైడ్రోజన్ వాయువు గాలిలో మండి ఆక్సిజన్‌తో సంయోగం చెంది ఏర్పరిచే పదార్థం?

జ. నీరు

11. అనేక మూలకాలతో హైడ్రోజన్ వాయువు సంయోగం చెంది ఏర్పర్చేవి?

జ. హైడ్రైడ్స్

12. హైడ్రోజన్ వేటితో చర్య చెంది అమ్మోనియాను ఏర్పరుస్తుంది?

జ. నైట్రోజన్‌తో

13. ఆక్సిజన్ హైడ్రైడ్ అంటే?

జ. నీరు (H_2O)

14. క్లోరిన్ హైడ్రైడ్ హైడ్రోజన్ అంటే?

జ. హైడ్రోజన్ క్లోరైడ్ (HCl)

15. అమ్మోనియాను మరో విధంగా ఏమని పిలుస్తారు?

జ. నైట్రోజన్ హైడ్రైడ్

16. కూప్రిక్ ఆక్సైడ్‌ను వేడి చేసినప్పుడు రాగి, ఆక్సిజన్‌లుగా వియోగం చెందించే వాయువు?

జ. హైడ్రోజన్

17. ఓ సంయోగ పదార్థం నుంచి ఆక్సిజన్‌ను తొలగించే చర్యను ఏమంటారు?

జ. క్షయకరణం

18. నూనెల హైడ్రోజనీకరణం ప్రక్రియలో ఉపయోగించే వాయువు?

జ. హైడ్రోజన్

19. హేబర్ విధానంలో అమ్మోనియా వాయువు తయారు చేయడానికి ఉపయోగించే వాయువు?

జ. హైడ్రోజన్

20. హైడ్రోజన్‌ను రాకెట్‌కు ఇంధనంగా వాడడానికి ఏ రూపంలోకి మార్చాలి?

జ. ద్రవరూపం

21. పింగాణి పాత్రలో క్యూప్రిక్ ఆక్సైడ్‌పైకి హైడ్రోజన్ వాయువును పంపుతూ వేడి చేస్తే ఆ పాత్రలో మిగిలే పదార్థం?

జ. రాగి చూర్ణం

22. హైడ్రోజన్‌ను ఉపయోగించి కృత్రిమ పెట్రోలియం తయారు చేసే పద్ధతి?

జ. బెర్జియస్ పద్ధతి

23. హైడ్రోజన్‌ను నీటి అధోఃముఖ స్థాన భ్రంశం ద్వారా పొందడానికి కారణం?

జ. హైడ్రోజన్ గాలికంటే తేలికైంది.

24. హైడ్రోజన్ సల్ఫైడ్ ఏ వాసన కలిగి ఉంటుంది?

జ. కుళ్ళిన కోడి గుడ్ల వాసన

25. పెద్ద బెలూన్లలో ఉపయోగించే వాయువు?

జ. హైడ్రోజన్

26. కాల్షియం హైడ్రైడ్ రసాయన ఫార్ములా?

జ. CaH_2

27. వెల్డింగ్ దుకాణాల్లో లోహాలను అతికించడానికి, కోయడానికి ఉపయోగించేది?

జ. ఆక్సీహైడ్రోజన్ మంట

28. ఆక్సీ-హైడ్రోజన్ మంట ఉష్ణోగ్రత?

జ. 2400^0 సెంటీ గ్రేడ్

29. గాలిలో మండించినపుడు విడుదలయ్యే ఉష్ణం?

జ. దహనోష్ణం

30. ఇంధన వాయువుల్లో (నీటి వాయువులు) హైడ్రోజన్ శాతం?

జ. 48 శాతం

31. నీటి వాయువులో ప్రధానంగా ఉన్న మిశ్రమాలు?

జ. హైడ్రోజన్, కార్బన్ మోనాక్సైడ్

32. హైడ్రోజన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ప్రధానంగా ఉన్న ఇంధన వాయువు?

జ. ప్రొడ్యూసర్ వాయువు

33. కోల్ వాయువులోని సంఘటనాలు?

జ. హైడ్రోజన్, కార్బన్ మోనాక్సైడ్, ఇతర వాయువులు

34. హైడ్రో కార్బన్‌ల మిశ్రమాన్ని ఏ పేరుతో పిలుస్తారు?

జ. పెట్రోల్

35. బెర్జియస్ పద్ధతిలో పెట్రోల్ తయారు చేసేటప్పుడు జరిగే చర్య?

జ. కార్బన్ + హైడ్రోజన్ $\xrightarrow[\text{ఉత్ప్రేరకం నూనె}]{450^0\ C}$ ద్రవ ఇంధనం + ఇంధన వాయువు

36. నూనెల హైడ్రోజనీకరణంలో ఉత్ప్రేరకంగా ఉపయోగించే కారకం?

జ. నికెల్ (Ni)

37. గాలి హైడ్రోజన్ కంటే ఎన్ని రెట్లు బరువైంది?

జ. 14.5 రెట్లు

38. ఏ లోహాలు ఆమ్లాలతో చర్య చెంది హైడ్రోజన్‌ను విడుదల చేయవు?

జ. కాపర్, పాదరసం, ప్లాటినం

39. హైడ్రోజన్ వేటితో చర్య చెంది లోహాలనేర్పరుస్తుంది?

జ. లోహ ఆక్సైడ్‌లు

40. హైడ్రోజన్‌ను వాయు ఇంధనంగా ఉపయోగించడానికి కారణం?

జ. అధిక దహనోష్ణం ఉండడం వల్ల

41. నూనెల హైడ్రోజనీకరణంలో హైడ్రోజన్‌నుపయోగించి డాల్డాలను తయారు చేసే ఉష్ణోగ్రత?

జ. 150^{o} C – 200^{o} C

42. ఉత్ప్రేరకం అంటే?

జ. చర్యలో పాల్గొనకుండా చర్యావేగాన్ని పెంచే పదార్థం

43. నీటి స్ఫటికాలను ఏమంటారు?

జ. మంచు

44. నది నీటిని శుభ్రపరచడానికి మొదట ఏ ట్యాంక్‌లోకి పంపుతారు?

జ. సెడిమెంటేషన్

45. హైడ్రోజన్ ఆక్సిజన్‌తో చర్య జరిపి ఏ రంగు మంటను ఇస్తుంది?

జ. నీలి రంగు

46. ఏ ఉష్ణోగ్రతల వద్ద ద్రవ హైడ్రోకార్బన్ల మిశ్రమంను బెర్జియస్ తయారు చేశారు?

జ. 450^{o} C

47. హైడ్రోజన్‌తో కలిసి అర్ధ ఘనాలుగా ఏర్పడేవి?

జ. నూనెలు

48. యంత్రాలను చల్లార్చడానికి నీటిని వాడటానికి కారణం?

జ. నీటి విశిష్టోష్ణం ఎక్కువ